“నా తరువాత అత్యంత స్వార్థపరత్వము, మరియు మీరు ఇష్టపడని ఎన్నో విషయాలను చూస్తారు.” అపుడు అక్కడ ఉన్నవారు “మరి (అటువంటి పరిస్థుతులలో) మా కొరకు మీ ఆదేశము ఏమిటి ఓ ప్రవక్తా ?” అని అడిగారు. దానికి ఆయన “మీ విధులను నిర్వర్తించండి, మీ హక్కుల కొరకు అల్లాహ్ ను ప్రార్థించండి” అన్నారు.”

అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్’ఊద్ రజియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు
అలైహి వసల్లం ఇలా పలికినారు: “నా తరువాత అత్యంత స్వార్థపరత్వము, మరియు మీరు
ఇష్టపడని ఎన్నో విషయాలను చూస్తారు.” అపుడు అక్కడ ఉన్నవారు “మరి (అటువంటి పరిస్థుతులలో) మా కొరకు మీ ఆదేశము ఏమిటి ఓ ప్రవక్తా ?” అని అడిగారు. దానికి ఆయన “మీ విధులను నిర్వర్తించండి, మీ హక్కుల కొరకు అల్లాహ్ ను ప్రార్థించండి” అన్నారు.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ముస్లిములపై పాలకులుగా వచ్చే వారిని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తున్నారు – వారిలో కొందరు ముస్లిముల ధనాన్ని, మిగతా వ్యవహారాలను తమ గుత్తాధిపత్యములో ఉంచుకుంటారు, తమ ఇష్టం వచ్చినట్లు (విలాసాలకు) ఖర్చు చేస్తారు, ఆ ధనముపై, సంపదపై ముస్లిములకు ఉన్న హక్కును నిరాకరిస్తారు. మరియు వారిలో కొందరు ధర్మములో అభ్యంతరకరమైన పనులకు పాల్బడే వారు కూడా ఉంటారు. సహాబాలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా ప్రశ్నించారు “అటువంటి పరిస్థితులలో మమ్మల్ని ఏమి చేయమంటారు, మా కొరకు మీ ఆదేశాము ఏమిటి ఓ ప్రవక్తా?” అని. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా అన్నారు “వారు (ఆ పాలకులు) ధనముపై, సంపదపై గుత్తాధిపత్యము కలిగి ఉండుట, పాలకుల మాట వినుట, వారికి విధేయత చూపుట మొదలైన మీ విధులను మీరు నిర్వర్తించకుండా అడ్డుకొన రాదు. మీరు సహనం వహించాలి. వారి మాట వినాలి, వారితో విభేధించవద్దు. వారికి విధేయత చూపండి. మరియు మీ హక్కుల కొరకు అల్లాహ్’ను ప్రార్థించండి – తద్వారా వారి లోపాలను సరి చేయమని, వారిలోని దుష్టత్వాన్ని, దుర్మార్గాన్ని, అధర్మాన్ని, అన్యాయాన్ని దూరం చేయమని,

http://www.sunnah.global/hadeeth/te/show/3156